క్లుప్తంగా

ఎంపీ ఉత్తమ్‌కు ఆహ్వానం



ఎంపీ ఉత్తమ్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ముజావర్లు

హుజూర్‌నగర్ : పట్టణంలో నిర్వహించే పీర్ల పండుగకు హాజరు కావాలని ఎంపీ, కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ముజావర్లు షేక్ సైదా, షేక్ నాగుల్ మీరా, షేక్ మెయిన్‌లు కోరారు. మంగళవారం పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా పీర్ల చావిడిలో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కోసం నిధులు మంజూరు చేయాలని ఎంపీని విజ్ఞప్తి చేశారు.

వానలు సమృద్ధిగా కురవాలని బొడ్రాయికి జలాభిషేకం



చిలుకూరులో బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

చిలుకూరు : వానలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ కొత్త చిలుకూరులోని బొడ్రాయికి మహిళలు మంగళవారం జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహిళా సమాఖ్య నిరసన



నిరసన తెలుపుతున్న భారత జాతీయ మహిళా సమాఖ్య నాయకులు

నేరేడుచర్ల : దేశం, రాష్ట్రంలో పాలకుల విధానాలతో ఏం కొనేటట్టులేదు, ఏం తినేనట్టులేదని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి అన్నారు. మంగళవారం మన్సిపాలిటీలోని కూరగాయల మార్కెట్ వద్ద ఆ సమాఖ్య ఆధ్వర్యంలో అధిక ధరలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరల ధరలు తగ్గేంత వరకు ఉద్యమం చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆ సమాఖ్య నాయకురాళ్లు సుజాత, రాములమ్మ, వెంకమ్మ, ఐలమ్మ, స్వాతి, పద్మావతి, నసిమా తదితరులు ఉన్నారు.

కార్మికులకు శిక్షణ పూర్తి

గరిడేపల్లి : మండలంలోని వెంకటాపురంలో తెలంగాణ ప్రగతి శీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 15 రోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, కామళ్ల శ్రీనులు పాల్గొని మాట్లాడారు. 15 రోజుల పాటు కార్మికులకు పని నైపుణ్యత, పని విధానం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం శిక్షకుడు సుదర్శన్‌ను సత్కరించారు. నాయకులు నాగరాజు, వీరయ్య, వెంకటేష్, రవి, వెంకన్న, రామకృష్ణ, వీరబాబు, నాగేశ్వర్‌రావు, నాగమణి తదితరులు ఉన్నారు.

19, 20 తేదీల్లో సీపీఐ శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న బెజవాడ వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీలక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 19, 20 తేదీల్లో సీపీఐ జిల్లా సమితి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 20వ తేదీన మఠంపల్లిలో కేవీ రాజు స్మారక స్థూపాన్ని రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆవిష్కరిస్తారని తెలిపారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, నాయకులు కంబాల శ్రీ నివాస్, దేవారం మల్లేశ్వరి, వెంకటేశ్వర్లు, రమేష్, వెంకన్న, స్టాలిన్, వాసుదేవరావు, రవీందర్ రెడ్డి, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటిపై కక్షసాధింపు చర్యలకు మూల్యం తప్పదు

కోదాడఅర్బన్ : ఖమ్మం మాజీ ఎంపీ, కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపునకు పూనుకుంటే త్వరలోనే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఉమ్మడి జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. మంగళవారం కోదాడలో విలేకరులతో మాట్లాడారు. పొంగులేటి బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కనిపించిన అక్రమాలు ఇప్పుడే కన్పిస్తున్నాయా అని ప్రశ్నించారు. శ్రీనివాసరెడ్డి సోదరుడి ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ భూమి ఉందని రెవెన్యూ, పోలీస్ అధికారులు సీజ్ చేయడం లాంటి వేధింపులు మానుకోవాలన్నారు. అధికార మార్పిడి జరిగి ప్రభుత్వం మారితే బీఆర్ఎస్ నాయకులందరి ఇళ్లకు తాళాలు పడుతాయని బయపడుతున్నారని, ఎందుకంటే బీఆర్ఎస్‌లో భూకబ్జాలు చేయని ఒక్క నాయకుడు కూడా లేడని అన్నారు.

పంచాయతీ కార్మికుల ఆందోళన



హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్యే ఇంటి ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

హుజూర్‌నగర్ : గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంగళవారం హుజూర్‌నగర్‌లో పట్టణంలో నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఇంటి ఎదుట నిరసన తెలిపి క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కార్మికులను చర్చలకు పిలవకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు యల్క సోమయ్య, వట్టెప్పు సైదులు, రసమియా, పి.హుస్సేన్, ఎం.నాగేశ్వరరావు, సైదులు, పి.ఉపేందర్, హుసన్మియా, సత్యమ్మ, వెంకటమ్మ, రమణ, లక్ష్మి పాల్గొన్నారు.



కోదాడరూరల్ : ఎమ్మెల్యే మల్లయ్యకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

కోదాడరూరల్ : తమ సమస్యలను పరిష్కరించాలని జీపీ కార్మికులు గత 13 రోజులుగా సమ్మె చేస్తున్నా ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎం స్పందించకపోవడం దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ అన్నారు. కార్మికుల సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం కోదాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.

ఉద్యమ నేతల కృషితోనే బీఆర్‌ఎస్ విజయం

- మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకల వేదికగా అసమ్మతి ఐక్యరాగం
- త్వరలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తాం
- అభ్యర్థి మార్పు జరగాలని డిమాండ్
- ఎమ్మెల్యే తీరుపై సీఎంను కలుస్తామని నేతల ప్రకటన



మంత్రి జన్మదిన వేడుకల్లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శశిధర్‌రెడ్డి

కోదాడ : కోదాడ నియోజకవర్గంలో ఉద్యమనేతల కృషితోనే బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అయిందని, గత ఎన్నికల్లో విజయం సాధించిందని కానీ ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులకు, ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా అవమానపరుస్తున్నారని, ఈ విషయంపై తామంతా త్వరలో సీఎం కేసీఆర్‌ను కలుస్తామని బీఆర్ఎస్ సీనియర్ నేతలు తెలిపారు. మంగళవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు నివాసంలో రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్, మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నేతలు మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి మార్పు తప్పనిసరి కావాలని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ఉద్యమనేతలు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అందరూ కలిసికట్టుగా పని చేయడంతోనే పార్టీ విజయం సాధించిందని, గెలిచిన తరువాత ఎమ్మెల్యే సొంత పార్టీ వారిపైనే కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులకు ప్రస్తుత ఎమ్మెల్యే కనీస మర్యాద ఇవ్వకుండా అవమానపరుస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏర్నేని బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష, అనంతగిరి, మోతె, చిలుకూరు, నడిగూడెం జెడ్పీటీసీలు కొణతం ఉమ, పుల్లారావు, బొలిశెట్టి శిరీష, బాణాల కవిత, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి, నడిగూడెం వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, గుండపనేని పద్మ, తిపిరిశెట్టి సుశీల, ఎంపీటీసీలు ధనమూర్తి, సైదిబాబు, మద్ది పద్మ, నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ, రాయపూడి వెంకటనారాయణ, దండా వీరభద్రం, కమతం వెంకటయ్య, కాసాని మల్లయ్య, లక్ష్మణ్, విజయరామారావు, వీరబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలు సాగు చేయాలి

నేరేడుచర్ల : వర్షాలు కురవడం ఆలస్యం అవుతున్నందున రైతులు వరి పంటలు వేసి ఇబ్బందులు పడొద్దని, ఆరుతడి పంటలు సాగు చేయాలని నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ సూచించారు. మంగళవారం నేరేడుచర్ల మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన పాలక మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకవీడు మండలంలోని బొత్తలపాలెం సమీపంలో నాబార్డు సహకారంతో 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం నిర్మించుకునేందుకు అనుమతులు వచ్చాయన్నారు. మార్కెట్ ఆవరణలో ఆరు గదులు నిర్మించుకునేందుకు అనుమతులు వచ్చాయని, త్వరలోనే పనులను చేపడతామన్నారు. గతంలో చిల్లేపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు రోడ్డు విస్తరణలో తొలగించినందున అదేస్థానంలో నూతన చెక్ పోస్టు ఏర్పాటు చేసేందుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ సోమగాని మురళి, పాలకవీడు పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ, సభ్యులు నాగార్జున, రఫీక్, బాలు, రాంరెడ్డి, పాపయ్య, సత్యనారాయణ, నారాయణ, జానిరెడ్డి, వినయ్‌కుమార్, జ్యోతి తదితరులున్నారు.

ఆర్టీసీ బస్సులు రాక ఇబ్బందులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. మంగళవారం చింతలపాలెంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభలో తొలుత వజినేపల్లి సర్పంచ్ సరాల బాలభాస్కర్‌రెడ్డి అకాల మరణం పట్ల సంతాపం తెలిపారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రావడం లేదని చెప్పారు. వర్షాలు సకాలంలో కురవక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సమావేశంలో ఎంపీపీ కె.వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ పి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ జె.శ్రీనివాస రెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా భవానీ పండుగ



మఠంపల్లి : కొత్తతండాలో బోనాలతో ఆలయానికి వెళ్తున్న గిరిజనులు



మేళ్లచెరువు : గాంధీనగర్ తండాలో..

మఠంపల్లి : మండలంలోని కాల్వపల్లితండా, దొనబండతండా, కొత్తతండాల్లో గిరిజనులు తమ ఆరాధ్యదైవమైన సీత్లా భవానీ పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, పాడి పశువులకు అంటు రోగాలు సోకకుండా కాపాడాలని కోరుతూ పూజారి చంద్రునాయక్ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. గొర్రెలు, మేకలను అమ్మవారికి బలిచ్చి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళల నృత్యాలు అలరింపజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మాలోతు సుజాతానస్రునాయక్, బానోతు విజయాబాలానాయక్, ఎంపీటీసీ బానోతు లక్ష్మీభరత్ నాయక్, మాజీ ఎంపీటీసీలు భూక్యా నాగునాయక్, బానోతు వీనానాయక్, అరుణాదేశ్‌పాండే, లచ్చిరామ్‌నాయక్, నాగేశ్వరరావునాయక్, రంగానాయక్, గిరిజనులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండలంలోని హేమ్లాతండా, జగ్గతండా, గాంధీనగర్‌తండాల్లో శీత్లా భవానీ వేడుకలను మంగళవారం గిరిజనులు ఘనంగా నిర్వహించారు. వానలు కురిసి, పంటలు పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి పాలు, పొంగళ్లు నైవేద్యంగా సమర్పించి, యాటపోతులు బలిచ్చారు. కార్యక్రమంలో గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థలను అప్పుల్లో ముంచిన బీఆర్ఎస్

మునగాల : కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కేటీఆర్ ఆయనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిది ఏళ్ల పాలనలో విద్యుత్ సంస్థలను రూ.60 వేల కోట్ల అప్పుల్లో ముంచిందని ఆరోపించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు కాలె సామియేలు, ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్, శ్రీనివాస్‌గౌడ్, పసుపులేటి గోపి, కార్తీక్‌గౌడ్, కిరణ్, సుధాకర్, వెంకట్ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసే స్థాయి కేటీఆర్‌కు లేదు

అనంతగిరి : రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసే స్థాయి కేటీఆర్‌కు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాహుల్‌గాంధీపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాహుల్‌గాంధీపై చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రుణమాఫీ హామీని అమలు చేయాలి

గరిడేపల్లి : ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణ మాఫీ హామీని అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం మండలల కేంద్రంలో సీపీఎం పార్టీ శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. వర్షకాలం నాటికి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికీ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణలో రైతులకు రుణ మాఫీ చేయకుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కాయోబో రోజుల్లో ప్రజల వద్దకు వెళ్లాలంటే రైతులకు ఉచితంగా ఇస్తామని చెప్పిన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందించాలని, రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె.యాదగిరిరావు, పార్టీ మండల కార్యదర్శి యాకుబ్, నాయకులు హుస్సేన్, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, మీసాల మట్టయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, భిక్షం, సుధాకర్, లక్ష్మయ్య, సోమయ్య, మాజీ ఎంపీటీసీ సుశీల తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

అడ్మిషన్లు ప్రారంభం

గరిడేపల్లి : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2023– 24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని గరిడేపల్లి ఓపెన్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి తెలిపారు. పూర్తి సమాచారం కోసం సెల్ నెంబర్‌లను 9440524718, 6304949238ను సంప్రదించాలన్నారు.

నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్

నేరేడుచర్ల : బీసీ సంక్షేమ సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్లకు చెందిన చింతల శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈమేరకు ఆ సంఘం జిల్లా కన్వీనర్ ధనుంజయనాయుడు మంగళవారం అతనికి నియామకపత్రం అందజేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చిలకరాజు శ్రీను తదితరులు ఉన్నారు.

రిలయన్స్ ఉపకార వేతనానికి విద్యార్థిని ఎంపిక

కోదాడఅర్బన్ : పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం సీఎస్‌సీ విద్యార్థిని బుర్ర కీర్తన రిలయన్స్ ఫౌండేషన్ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని మంగళవారం కళాశాలలో అభినందించారు. కళాశాల అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, ఏఓ కృష్ణారావు, అధ్యాపకులు ఉన్నారు.

ఎడమకాలువ పూడికతీత పనులు ప్రారంభం

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్ల వద్ద గల వేములూరు రిజర్వాయర్ ఎడమ కాలువ పూడిక తీత, కంపచెట్ల తొలగింపు పనులను మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ కె.లక్ష్మీనరసింహరాజు, జెడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీపీ కొండానాయక్, మాజీ సర్పంచ్ క్రిష్ణంరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిచ్చయ్య, భిక్షానాయక్, ఐబీ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పోడు సాగుదారులందరికీ పట్టాలివ్వాలి

మఠంపల్లి : మండలంలో ప్రభుత్వ, అటవీ, బంచరాయి భూములలో ఏళ్ల తరబడి పోడు గొట్టుకుని సాగు చేసుకుంటున్న వివిధ గ్రామాలు, తండాల పరిధిలోని సాగుదారులందరికీ పట్టాలివ్వాలని కోరుతూ మంగళవారం అఖిలపక్ష నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 11 లక్షల 50వేల మంది పోడు సాగుదారులందరికీ పట్టాలిస్తానని సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పాండునాయక్, బాలునాయక్, జగన్‌మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాలోతు సక్రునాయక్, గోవింద్‌నాయక్, టీజేఎస్ నాయకులు ఎస్.భిక్షంనాయక్, న్యూడెమోక్రసీ నాయకులు చందర్‌రావు, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు వెంకటరామ్‌నాయక్, నాగేశ్వరరావు తదితరులున్నారు.

రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు

నేరేడుచర్ల : ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇస్తుంటే, మూడు గంటల కరెంటు చాలన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో రైతు వేదికల వద్ద సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21న చిల్లేపల్లి, జానలదిన్న, 27న కల్లూరు గ్రామాల్లోని రైతు వేదికల వద్ద సమావేశాలు ఉంటాయన్నారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథి ఎమ్మెల్యే సైదిరెడ్డి హాజరవుతారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మార్కెండేయ, మురళి, శ్రీకాంత్, కౌన్సిలర్ సాయి ఉన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే రైతుల్లో ఆనందం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రైతులు ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని అల్వాలపురం రైతు వేదికలో నిర్వహించిన రైతు యుద్ధవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో ఎరువులు, విత్తనాలు కొరత లేదని, విద్యుత్ సమస్యతో రైతులు రొడ్డెక్కలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎరువులు, విత్తనాల కోసం చెప్పులు, పాస్ పుస్తకాలను క్యూ లైన్‌లో పెట్టి రోజుల తరబడి ఎదురు చూసేవారని, విద్యుత్ కోసం సబ్‌స్టేషన్‌ల ఎదుట ధర్నాలు చేసింది నిజం కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే 3 గంటల కరెంటు కావాలా, మూడు పంటల కరెంటు కావాలా అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ నెల 20 కాపుగల్లు, 22న గుడిబండ, 24 చిమిర్యాలలో రైతుయుద్ధ వేదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుంకర అజయ్‌కుమార్, కాసాని వెంకటేశ్వర్లు, దొడ్డా సురేష్ బాబు, అనంతు సైదయ్య, వెంకటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, గోసుల రాజేష్, నలజాల శ్రీనివాసరావు, సైదయ్య, రామారావు, రమేష్, సైదులు, జనార్దన్, రాంరెడ్డి, వెంకటర్‌రెడ్డి ఉన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసేవరకు పోరాటం ఆగదు



కోదాడఅర్బన్ : మాట్లాడుతున్న సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ

కోదాడఅర్బన్ : సీపీఎస్‌ను రద్దు చేసేవరకు పోరాటం ఆగదని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ అన్నారు. ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్ర మంగళవారం రాత్రి కోదాడకు చేరుకున్న సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రెండు లక్షల సీపీఎస్ ఉద్యోగ కుటుంబాలతో పాటు ఓపీఎస్ ఉద్యోగులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పెన్షనర్లు పాత పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని ఆయన కోరారు. కమిటీల తోటి కాలయాపన చేయకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్‌కు సంబంధించిన ఎఫ్ఆర్డీ చట్టాన్ని రద్దు చేసి సీపీఎస్ నుంచి ఓపీఎస్ విధానంలోకు మారిన రాష్ట్ర ప్రభుత్వాలకు తక్షణమే సంబంధించిన ఖాతా సొమ్మును చెల్లించాలని డిమాండ్ చేశారు. జోరు వానలో ఉపాధ్యాయ, ఉద్యోగులు భారీ బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు బడుగుల సైదులు, వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఉరితాడుగా సీపీఎస్ విధానం

నేరేడుచర్ల : ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్ర మంగళవారం నేరేడుచర్లకు చేరుకున్న సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 72 వేల మంది ఉద్యోగులకు సీపీఎస్ విధానం ఉరితాడుగా మారిందన్నారు. కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యూసుఫ్, బాలకృష్ణ, ప్రసాద్, పీఆర్‌టీయూ నాయకులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దీప్లానాయక్, నాగరాజు, సైదులు, తదితరులు ఉన్నారు.

రథయాత్రకు ఘన స్వాగతం..

గరిడేపల్లి : టీఎస్ సీపీఎస్ సాధన సంకల్ప రథయాత్రకు మంగళవారం మండల కేంద్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగారపు స్థితప్రజ్ఞ, కాల్వల శ్రీకాంత్ మల్లికార్జున్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, అంజయ్య, ఎల్లయ్య, ప్రభాకర్, కృష్ణారెడ్డి, భిక్షం, సైదిరెడ్డి, రాంబాబు, నాగరాజు, పాపయ్య తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ సుందర్

చిలుకూరు : ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ సుందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మిట్స్ కళాశాలలో కోదాడ మండల న్యాయ సేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. చట్టాలపై అవగాహన లేనప్పుడే తప్పులు జరుగుతాయని, చట్టాల గురించి అవగాహన ఉన్నప్పుడు తప్పులు చేయడానికి దూరంగా ఉంటారని అన్నారు. విద్యార్థులు, యువత పాఠ్య పుస్తకాలతో పాటు చట్టాల గురించి కూడా తెలుసుకోవాలని సూచించారు. మహిళలకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100కు ఫోన్ చేయాలని సూచించారు. అలాగే షీం టీమ్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం కళాశాల ఆధ్వర్యంలో జడ్జిని సన్మానించారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు వక్కవంతుల విజయ్‌కుమార్, కాకర్ల వెంకటేశ్వర్లు, పాలేటి నాగేశ్వరరావు, యశ్వంత్ రామారావు, యడవెల్లి వెంకటేశ్వర్లు, రహీం, బండివీరబద్రం, మంద వెంకటేశ్వర్లు, షేక్ పాషా, వెంకటాచలం, హేమలత, శ్రీధర్, నాగరాజు, మండల లీగల్ సెల్ అథారిటీ సభ్యులు అనిత, కోర్టు సిబ్బంది, కళాశాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నేరేడుచర్లలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జయబాబు, వైస్ చైర్ పర్సన్ శ్రీలతారెడ్డి

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు జె.శంభయ్య, ఫణికుమారి, రాంగోపి, మంగమ్మ, సౌజన్య, నాయకులు ఉపేందర్, కిరణ్‌కుమార్, కవిత తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ కేక్ కట్ చేశారు. సొసైటీ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి, సీఈఓ బసవయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నడిగూడెం : మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని స్థూపం సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర.లింగారెడ్డి, ఏపీఓ నగేష్, సిబ్బంది బీఆర్ఎస్ నాయకులు బాణాల నాగరాజు, గుండు విజ యరామారావు, రామనర్సయ్య పాల్గొన్నారు.

పాలకవీడు : మండల కేంద్రంలో మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ యరడ్ల సత్యనారాయణరెడ్డి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. పసుపులేటి సైదులు, వెంకట్‌రెడ్డి, భిక్షం, లక్ష్మీనారాయణ, రామారావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, కడియం వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, స్వప్న, ఇస్సాక్, శంభిరెడ్డి, పార్థసారథి, రాంసైదులు తదితరులు ఉన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్లలో మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్ పర్సన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డిలు కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మత్స్య సొసైటీ అధ్యక్షులు వీరయ్య, కౌన్సిలర్లు బాష, సాయి, వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ, నాయకులు సైదులు, రాములు, ఆదిరెడ్డి తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అమరవరంలో మంత్రి జగదీష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి కేక్ కట్ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ అన్నెం శౌరిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కవితానాగరాజు, రాధమ్మశ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పీతరాంరెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్ల, వర్దాపురంలలో మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనరసింహరాజు, కొండానాయక్, క్రిష్ణంరాజు, బత్తుల సైదయ్య తదితరులు ఉన్నారు.

గ్రామ కంఠం భూమిలో ఎర్ర జెండాలు



జెర్రిపోతులగూడెంలో గ్రామ కంఠం భూమిలో జెండాలు పాతి నిరసన తెలుపుతున్న నాయకులు

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం నుంచి రాయినిగూడెం వెళ్లేదారిలో గల జెర్రిపోతులగూడెం గ్రామ కంఠం భూమి 1.20 కుంటలలో స్థానిక సీపీఐ నాయకులు పేదలతో కలిసి ఎర్ర జెండాలు పాతారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామ కంఠం భూమి ఆక్రమణకు గురైందని, ఆ భూమిని ఇటీవల అమ్మకం చేశారని, ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసినా వారు పట్టించుకోలేదని మండిపడ్డారు. ఉండడానికి ఇళ్లు లేక నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ భూమి వారికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెమిడాల రాజు, నాయకులు వెంకటయ్య జావెద్, వెంకట్‌రెడ్డి, అంజిరెడ్డి, జానార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.